# వైభవోపేతంగా తిరు కళ్యాణ మహోత్సవం

- అంగరంగ వైభవంగా వేంకటేశ్వర స్వామి కళ్యాణం
- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం
- సామాజిక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు
- మొక్కులు తీర్చుకున్న భక్తులు
- భక్తులతో కిటకిటలాడిన వెంకటాపురం



10

DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం 05-03-2026



# కలెక్టర్ కు చెప్పినా..
# కమిషనర్ కు తెలిసినా

## అక్రమ కట్టడాలు ఆగనే లేదు

2

- ప్రజావాణి ఫిర్యాదు చెత్తబుట్టలో కేనా..?
- అందిన కాడికి దోచుకునే పనిలోనే టౌన్ ప్లానింగ్ అధికారి
- అక్రమ కట్టడాల మాటున లక్షలు గడి స్తున్నవైనం
- మల్కాజ్గిరి లో మాయగాళ్ళ రాజ్యం
- అక్రమాలకు కొమ్ము కాస్తూ సొమ్ములు చేసుకుంటున్నారు

డిడి9 వార్త స్పెషల్ టాస్క్ ఫోర్స్ విభాగం హైదరాబాద్

దొరికింది అంత దోచుకో,అందిన కాడికి నొక్కెయ్యి, అన్న చందాగా ఉంది కీసర సర్కిల్ -1 మల్కాజ్ గిరి మునిసిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారి పని తీరు,గతంలో ఇదే అధికారి నేతృత్వంలో రెవెన్యూ శాఖతో కలిసి కూల్చి చాలా స్ట్రిక్ట్ ఆఫీసర్ అనిపించుకున్న ఆరు నెలలు కూడా ఆ స్ట్రిక్ట్ నెస్ చూపించలేకపోయారు. ఆ వెంటనే ఆ అక్రమ భారీ షెడ్డు నిర్మాణ అక్రమార్కులు ఏమీ ఇచ్చారో ఏం పెట్టారో.... కూల్చిన కొన్నాళ్లకే నిర్మాణం మొదలైన స్థిత ప్రజ్ఞుడిగా మారిపోయిన టౌన్ ప్లానింగ్ అధికారి తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది.అంతే కాదు అక్రమాల నిర్మాణాలు జరుగుతు న్నాయన్న పిర్యాదు దారుల పై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారే తప్ప ఒక్కటంటే ఒక్కసారి వెళ్లి నిర్మాణాన్ని నిలిపిన దాఖలాలు లేకపోడం ఆ అధికారి అవినీతిని బట్టబయలు చేస్తుంది.

# కొల్వపెల్లిలో పోడు మంటలు...!!

- గొత్తికోయలబతుకు బాటపై ఫారెస్టు అధికారుల పైచాశా సికం..
- గడసిన 25 ఏఅడ్లుగా ఇక్కడ గుడిసెలు వేసుకుని ఉన్నాం..
- ఇన్ని ఏండ్లు ఏం చేశారని ప్రశ్నించిన గొత్తికోయలు..

10

గొత్తికోయగిరిజనప్రజలపై మళ్లీ ఫారెస్టు అధికారుల దాడులు మొదలయ్యాయి ఈసారి భూపాలపొల్లి ఫారెస్టు అధికారులు రెచ్చిపోయారు. ములుగు జిల్లాలోని గుడిసెలు వేసుకుని కాస్తొ కూస్తొ పొడువ్యవసాయం చేస్తు జీవిస్తున్నారు.



# గిరిజనుల అభివృద్ధియె లక్షంగా పర్యటన.. !!



3

- నర్సాయిగూడెంలో శుభకా ర్యానికి హాజరైనమడెపూర్ణిమ
- నూతన పెళ్లి జంటను ఆశీర్వదించెను..
- మంగపేట మండలంలో విస్తృతపర్యటన ,,



# కలెక్టర్ కు చెప్పినా.. కమిషనర్ కు తెలిసినా

**దొరికింది అంత దోచుకో,అందిన కాడికి నొక్కెయ్యి, అన్న చందాగా ఉంది కీసర సర్కిల్ -1 మల్కాజ్ గిరి మునిసిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారి పని తీరు,గతంలో ఇదే అధికారి నేతృత్వంలో రెవెన్యూ శాఖతో కలిసి కూల్చి చాలా స్ట్రిక్ట్ ఆఫీసర్ అనిపించుకున్న ఆరు నెలలు కూడా ఆ స్ట్రిక్ట్ నెస్ చూపించలేకపోయారు. ఆ వెంటనే ఆ అక్రమ భారీ షెడ్డు నిర్మాణ అక్రమార్కులు ఏమీ ఇచ్చారో ఏం పెట్టారో.... కూల్చిన కొన్నాళ్లకే నిర్మాణం మొదలైన స్థిత ప్రజ్ఞుడిగా మారిపోయిన టౌన్ ప్లానింగ్ అధికారి తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది.అంతే కాదు అక్రమాల నిర్మాణాలు జరుగుతు న్నాయన్న పిర్యాదు దారుల పై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారే తప్ప ఒక్కటంటే ఒక్కసారి వెళ్లి నిర్మాణాన్ని నిలిపిన దాఖలాలు లేకపోడం ఆ అధికారి అవినీతిని బట్టబయలు చేస్తుంది.**

- **ప్రజావాణి ఫిర్యాదు చెత్తబుట్టలో కేనా..?**
- **అందిన కాడికి దోచుకునే పనిలోనే టౌన్ ప్లానింగ్ అధికారి**
- **అక్రమ కట్టడాల మాటున లక్షలు గడి స్తున్న వైనం**
- **మల్కాజ్గిరి లో మాయగాళ్ళ రాజ్యం**
- **అక్రమాలకు కొమ్ము కాస్తూ సొమ్ములు చేసుకుంటున్నారు**
- **అవినీతి అధికారుల బరితెగింపు**
- **కలెక్టర్ అయిన కమిషనరైనా వారికి డోంట్ కేర్**

**డిడి9 వార్త స్పెషల్ టాస్క్ ఫోర్స్ విభాగం హైదరాబాద్**



అక్రమ నిర్మాణం అని తెలిసిన అధికారి.. గతంలో కూల్చి ఇప్పుడు తన వంతు పూర్తి మద్దతు ఇస్తూ అక్రమ నిర్మాణాలు చేపట్టడంలో ధనార్జనే ధ్యేయంగా ముందుకు సాగుతూ, అక్రమా లకు పాల్పడడంలో తనకు సాటే లేదన్నట్లుగా అందినకాడికి దోచు కుంటూ, అడ్డదారుల్లో సంపాదన పెం చుకుంటూ ప్రజలను, ఉన్నతాధికా రులను మోసం చేస్తూ ప్రభుత్వ ఉద్యో గాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి.ప్రభుత్వ ఆదాయా నికి భారీ నష్టం కలిగించేలా అక్రమా లకు తెగబడుతున్న అవినీతి అధికారి బరితెగింపు అక్రమ సంపాదనతో విలా సవంతమైన జీవితానికి అలవాటు పడిపోయారని ఆరోపణలు వినపడు తున్నాయి.అక్రమ నిర్మాణాలకు కూడా తామే ప్రోత్సాహం ఇస్తూ, "ఇక్కడ నిర్మాణం చేసుకోండి" అంటూ ము డుపుల కోసం ముందుకు వస్తున్నారని కొందరు చెపుతుండడం వ్యవస్థలోని లోపాలను స్పష్టంగా చూపిస్తోంది.

ఇలాంటి పరిస్థితులు కొనసాగితే పరిపాలనా వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం దెబ్బతినే ప్రమాదం ఉంది

మల్కాజ్ గిరి జిల్లాలోని శామీర్ పేట మండలం, తూంకుంట వార్డ్ నంబర్ 300 లో భారీ షెడ్డు నిర్మాణం వ్యవ హారం స్థానికంగా పెద్ద చర్చకి దారి తీసింది . ప్రభుత్వ భూమి మరియు నాలా ఆక్రమణపై నిర్మాణాలు జరుగు తున్నాయని గతంలో కలెక్టర్ కు ప్రజా వాణిలో పిర్యాదు చేసిన విషయం విదితమే,అయితే తాజాగా గ్రేటర్ హైద రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మల్కాజ్గిరి కమిషనర్ వినయ్ కృష్ణ దృష్టికి జోనల్ కమిషనర్ గంగ్వార్ దృష్టిలోకి సోమవారం ప్రజా వానిలో పిర్యాదు రూపంలో తమ దృష్టిలోకి తీసుకుని వెళ్లడం జరిగింది. అక్రమ నిర్మాణాలకు కొమ్ముకాస్తు న్నారనే ఆరోపణల నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ అధికారిపై వస్తున్న ఆరోపణలకు ఆద్యం పోస్టు తూంకుంట భారీ షెడ్డు అక్రమ నిర్మాణం తన సారథ్యంలో ఎడతెరపి లేకుండా జరుగుతుంది. గతంలో ఇదే నిర్మాణాన్ని అక్రమమని గుర్తించి కూ ల్చివేసినప్పటికీ, తిరిగి అదే ప్రదేశంలో నిర్మాణం కొనసాగుతుండటంపై టౌన్ ప్లానింగ్ అధికారి చర్యలు తీసుకో కపోవడం వెనుక లక్షల్లో చేతులు మారాయన్న ఆరోపణలు అధికంగా ఉన్నాయి. ఇంత జరుతున్న అక్రమ నిర్మాణం ఆపి కూల్చివేసి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని ప్రాంత వాసులు కోరుతున్నారు. భారీ షెడ్డు నిర్మాణం అక్రమమే కాకుండా ప్రభుత్వ భూమి మరియు నాలా ఆక్రమణలోనూ ఉందని స్థానికులు చెబుతున్న . నిపుణులు కూడా స్థల పరిస్థితులను పరిశీలించి ఆక్రమణ అంశం ఉన్నట్లు అభిప్రాయపడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం డిప్యూటీ కమిషనర్ కూడా చర్యలు తీసుకోవడంలో అలసత్వం వహిస్తు న్నారు అనే విమర్శలు ఉన్నాయి.దీంతో సోమవారం అక్రమ భారీ షెడ్డు నిర్మాణ వ్యవహారం కమిషనర్ జోనల్ కమిషనర్ దృష్టికి వెళ్లింది.కమిషనర్ జోనల్ కమిషనర్ తీసుకోబోయే నిర్ణయం కోసం ప్రాంత వాసులు ముక్త కంఠంతో కోరుతున్నారు

## డిప్యూటీ కమిషనర్ చర్యల ఆలస్యం వెనుక ఆంతర్యం ఏమిటి?

ఫిర్యాదులు అందిన వెంటనే డిడి9 వార్త తో చర్యలకి సిద్ధమవుతున్నట్లు తెలిపిన డిప్యూటీ కమిషనర్ చర్యలు ఆలస్యమవుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. తమ శాఖలోని అవినీతి వ్యవహారాలను వెలికితీయడానికి అధికారులు ఎప్పుడు ముందుకు వస్తారోనని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి దృష్టికి "కథ వెనుక కథ " నిర్మాణ వ్యవహారం

ఈ అంశంపై ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం తో కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి దృష్టికి విష యం వెళ్లింది. టౌన్ ప్లానింగ్ అధికారి తీరుపైనే ప్రధాన ఆరోపణలు ఉన్న నేపథ్యంలో సమగ్ర విచారణ జరిపి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 4 వార్డులో మంచినీటి సరఫరా కోసం బోర్లు వేయించిన మంత్రి సీతక్క

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు బోరు పాయింట్ వద్ద నాలుగవ వార్డు కౌన్సిలర్ గుంటూర్ పావని కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.

ఇటీవలే జరిగిన ములుగు మున్సిపాలిటీ ఎన్నికల్లో రంగారావు పల్లి గ్రామంలో నీటి సమస్య ఉన్నందున బోరులు వేపిస్తామని రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారు హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీ ప్రకారం ఎన్నికలు జరిగిన నేల రోజుల్లోనే బోర్లు వేపిస్తున్న రాష్ట్ర మంత్రి సీతక్క కి గ్రామస్థులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ములుగు పట్టణ కేంద్రంలోని 4వ వార్డు రంగారావు పల్లె గ్రామంలో మున్సిపల్ చైర్మన్ చంద్రకళ బిక్షపతి, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా గారి ఆధ్వర్యంలో 4వ వార్డ్ కౌన్సిలర్ గుంటోజు పావని నిరంజన్ చారీ బోరు పాయింట్ వద్ద కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించి మంత్రి సీతక్క రంగారావు పల్లి గ్రామంలో అభివృద్ధి పనులు చేయడానికి ప్రత్యేక దృష్టి పెట్టారని గ్రామంలోని 4 వార్డుల్లో ఇచ్చిన ప్రతి పని చేస్తున్నామని రానున్న రోజుల్లో రంగారావు పల్లి గ్రామంలో మరింత అభివృద్ధి జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శివ,రవి, రూప్ సింగ్, అజ్మీర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

---

# అంబరాన్నంటిన హోళి సంబరాలు,,,!!

- **కాటాపురం, ఐలాపురంయువ కులు రంగులు పూసుకునె,,,**
- **ఈహోళీ సంబరాల్లో సర్పంచు ఉప సర్పంచులు పాల్గొనె,,,**
- **మునుపెన్నడులేని విధంగా హోలీ నిర్వహించె,,**
- **ఆట,,పాటలతో సంబరాలు చేసె,,,**

**ఏటూరునాగారం క్రైం**
**డిడి9 వార్త మార్చి 05**

సామాజిక మాధ్యమం బాగంగా తెలంగాణా ప్రజలకు అత్యంత ఇష్టమైన పండుగ హోళిని బుధవారం అంబరాన్నంటెవిధంగా నిర్వహించారు, మండలంలోని కాటాపురం,,ఐలాపురంలో యువకులు అంతాకలసి రంగులు చల్లుకుంటు ఓకరినొకరు ఆలింగనం చేసుకుంటు సంబరాలు చేశారు పాతబస్టండు, క్రాస్ రోడ్ ఐలాపురం ప్రాంతాలలొ యువకులు దిడ్డొల్లవాడ ఎస్సికాలనీ, అంతాకలసి హోళినివేడుకలు నిర్వహించారు కాటాపురం హర్పంచు దిడ్డిమోహన్ రావు,,ఉప హర్పంచు పాకుర్తిబాబు ఈహోళిసంబరాలలొ పాల్గొన్నారు,



యువకుల ఉత్సాహనికి ఆనందం,, అవదుల్లేకుండా పోయాయి,,

**తాడ్వాయిలో,,,,!!**

మండలకేంద్రమైన తాడ్వాయిలొ యువకులు హోయిని ఘనంగా నిర్వహించారు,,ఇందిరానగర్ ,,ఎస్టీకాలనీ ,,నర్సింగాపురం,,ఎర్రగడ్డ,,ఎస్సికాలని ప్రాంతాలలోని యువకులు సంబరాలలో రంగులుచల్లుకుని ఆట,పాటలతొ హోమియో జరిపారు,,

---

# గిరిజనుల అభివృద్ధియె లక్షంగా పర్యటన..!!

- **నర్సాయిగూడెంలొశుభకార్యానికి హజరైనమడెపూర్ణిమ**
- **నూతన పెళ్లి జంటను ఆశీర్వదించెను,,,**
- **మంగపేట మండలంలొ విస్త్రుతపర్యటన ,,**
- **బుధవారం ఘనంగాఐడం సమ్మయ్య కూతురు వివాహ ప్రధానోత్సవం,,,**

**ఏటూరునాగారం క్రైం**
**డిడి 9 వార్త మార్చి 05**



ఏజెన్సీలోని మంగపేటమండలంలో ములుగు జిల్లా కాంగ్రేసు సీనియర్ నాయకురాలు మడెపూర్ణిమ విస్త్రుతంగా పర్యచించారు, మొదటగా నర్సాయిగూడెంలొ శకుంతల వివాహశుభకార్యానికి హజరయి నూతన జంటను ఆశీర్వదించారు,, అనంతరం బోరునర్సాపురం మల్లూరు,

కార్యక్రమానికి ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మాడె పూర్ణిమ ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి వధువును అలంకరించి ఆశీర్వదించినారు సమ్మయ్య గారు ఎంతో కష్టపడి వారి కూతురును చదివించి విద్యావంతురాలుగా తీర్చిదిద్ది సమాజంలో ఉత్తమ పౌరురాలిగా తీర్చిదిద్ది నేడు వివాహ బంధం ద్వారా కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న సందర్భంలో మడ పౌర్ణమి గారు సమ్మయ్యని అభినందిస్తూ శకుంతలను నిండు మనసుతో ఆశీర్వదించినారు గిరిసులు అభివృద్ధిలోకి రావాలని సూచించారు తమపిల్లలు చదువుకోని విజ్ఞాన వంతులుగా ఎదిగితె ఇండ్లలొ నెలకున్న సమస్యలు,,గ్రామాలలోని పనులు అధికారుల దృష్టికి తెచ్చిపరిస్కార మార్గాలు చూపుతారన్నారు వీరితో పాటు ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి పిసా కోఆర్డినేటర్లు కొమరం ప్రభాకర్, జిగట శ్రీను ప్రాథమిక పాఠశాల పస్రా ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు అన్న బోయిన కేశవరావు మొదలగువారు పాల్గొన్నారు

---



# ములుగు ఎస్ హెచ్ ఓ గా ఉపేందర్ నియామకం

- **చార్జ్ తీసుకున్న కొత్త ఎస్ఐ**
- **జిల్లా ఎస్ పి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ ఐ**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు పోలీస్ స్టేషన్‌కు నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా 2012 బ్యాచ్‌కు చెందిన ఎస్సై యు. ఉపేందర్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ని మర్యాదపూర్వకంగా కలిసి విధుల స్వీకరణను తెలియజేస్తు మొక్కను అందించారు. ఎస్ ఐ ఉపేందర్ 2012 బ్యాచ్‌లో ఎస్సై గా తన తొలి పోస్టింగ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో పనిచేశారు. అనంతరం ముత్తారం, మంథని, పెద్దపల్లి, సుల్తానాబాద్, జైపూర్ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. ఇటీవల రామగుండం టాస్క్ ఫోర్స్‌లో సేవలందించారు. విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసిన ఆయనను ములుగు పోలీస్ స్టేషన్ హౌస్ అధికారిగా నియమించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థంగా పనిచేయాలని సూచించారు. జిల్లా ప్రజలతో సమన్వయం పాటిస్తూ నేరాల నియంత్రణలో కఠిన చర్యలు తీసుకుంటానని, పోలీస్‌ప్రజల మధ్య విశ్వాసాన్ని నమ్మకాన్ని మరింత బలోపేతం అయ్యేలా విధులు నిర్వహిస్తానని ఉపేందర్ తెలిపారు.

---

# తిరు కళ్యాణ వేడుకల్లో బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో మహా అన్నదానం..

- **పాల్గొన్న ములుగు జిల్లా ఇన్చార్జ్ బడే నాగజ్యోతి..**
- **రాష్ట్ర నాయకులు గుడవర్తి, మండల అధ్యక్షుడు గంప రాంబాబు.**

**మార్చి 4 డిడి 9 వార్త వెంకటాపురం.**

తెలుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలో నిర్వహించిన శ్రీ పద్మావతి అలివేలుమంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుకళ్యాణ మహోత్సవంలో ములుగు జిల్లా బి.ఆర్.ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

అ నం త రం భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు గంప రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పూజారి ఆదిలక్ష్మి, రమాదేవి, సోలం ఓంపతి రావు, సీనియర్ నాయకులు వేల్పురి లక్ష్మీనారాయణ, బట్ట నాగేంద్ర, ముంచర్ల నాగేశ్వరరావు, ము డుంబా శ్రీనివాస్, యూత్ నాయకులు కొండపర్తి నాని, గొర్సరాజేష్, నా మన సాయి, తదితరులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# విధ్యుత్ లైన్ మెన్లు లోకానికి వెలుగుల శ్రామికులు ఏ డి ఈ, ఎర్రోజు రమేష్

**డిడి9వార్త / రామగుండం మర్చి 5:**

ప్రపంచానికి వెలుగులు పంచేందుకు నిరంతరం శ్రమించే నిజమైన శ్రామికుడు 'విద్యుత్ శాఖ లైన్ మెన్' అని రామగుండం ఏ డి ఈ,ఎర్రోజు రమేష్ కొనియాడారు. బుధవారం 'లైన్ మెన్ దివస్' సందర్భంగా పాలకుర్తి మండలం బసంతనగర్ లోని జీఎం గార్డెన్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ మెన్లు, ఆర్టిజన్లు మరియు స్పాట్ బిల్లర్లను ఘనంగా సన్మానించారు.విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తామని సిబ్బందితో లైన్ మెన్ దివస్ లో ప్రతిజ్ఞ చేయించారు. విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో లైన్ మెన్ల పాత్ర వెలకట్టలేనిదని అధికారులు ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఈ (ఏ ఈ ) మానాల ప్రసాద్, సబ్ ఇంజనీర్ రాజ్ కుమార్ మరియు ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





# నూతన ఎస్సైని కలిసిన భద్రయ్య

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు నూతన ఎస్సైగా ఉపేందర్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ టీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్య పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తు పట్టుబడ్డ ట్రాక్టర్ల సీజ్

- డ్రైవర్,యాజమానులపై కేసు నమోదు



**బోనకల్,మార్చి 04,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని ఇసుక రేవు నుంచి అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు నదిలో ఉన్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు,ఆక్రమ రవాణా చేస్తు పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్ యజమానులు,డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పొదిలి వెంకన్న తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నూతన ప్రజాప్రతినిధులు పారదర్శకంగా నిబద్ధతతో పనిచేయాలి... ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

- **నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు...**



**అశ్వరావుపేట:మార్చి04 (డిడి 9 వార్త)**

దమ్మపేట మండల కేంద్రంలో మల్లారం రైతు వేదిక నందు నూతనంగా గ్రామపంచాయతీ ఎన్నికలలో వార్డు సభ్యులుగా గెలుపొందిన అభ్యర్థులకు మండల స్థాయిలో మూడు విడతలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి ఈ శిక్షణ కార్యక్రమాల మొదటి విడత తరగతులకు గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ వ్యవస్థ గ్రామాల అభివృద్ధికి మొదటి మెట్టు అని పేర్కొన్నారు అభివృద్ధి పరిశుభ్రత తాగునీరు విద్య ఆరోగ్యం వంటి అంశాలలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి కర్తవ్యమని గ్రామాల్లో పారదర్శకంగా నిబద్ధతతో పని చేయాలని సూచించారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయాలని గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా సమన్వయంతో పరిష్కరించాలని పిలుపునిచ్చారు

మూడువిడతలుగా నిర్వహించనున్న ఈ శిక్షణలో గ్రామపాలన విధానం నిధుల వినియోగం అభివృద్ధి పనుల పర్యవేక్షణ గ్రామసభల నిర్వహణ వంటి అంశాలపై పూర్తి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి మండల ప్రత్యేక అధికారి రవికుమార్ ట్రైనింగ్ ఆఫీసర్లు రాజేశ్వరరావు రామ్మూర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి చిన్నశెట్టి యుగంధర్ పగడాల రాంబాబు పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...



# అక్రమంగా గ్యాస్ సిలిండర్లు నిల్వ చేసి రీ ఫిల్లింగ్ – సివిల్ సప్లై అధికారుల దాడి

**పాలకుర్తి మార్చి 04(డిడి 9 వార్త)**

పాలకుర్తిలో అక్రమంగా గ్యాస్ సిలిండర్లు నిల్వ చేసి రీఫిల్లింగ్ చేస్తున్నాడని వచ్చిన సమాచారంపై సివిల్ సప్లై అధికారులు అకస్మాత్తుగా దాడి చేసి ఉప్పల శ్రీనివాస్ పైన కేసు నమోదు చేయడం జరిగింది నివాస ప్రాంతంలోనే అనుమతులు లేకుండా సిలిండర్లను నిల్వ ఉంచి, భద్రతా నిబంధనలు పాటించకుండా రీఫిల్లింగ్ చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

దాడి సమయంలో 15 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్న అధికారులు, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ చర్యతో స్థానికుల్లో భద్రతా అవగాహన పెరిగింది అనుమతులు లేకుండా గ్యాస్ సిలిండర్ల నిల్వ, రీఫిల్లింగ్ చేయడం చట్ట విరుద్ధమని అధికారులు హెచ్చరించారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని కోరారు మీ దాడిలో జనగామ సివిల్ సప్లై అధికారి డిటి లచ్చు నాయక్ ఇతర సివిల్ సప్లై అధికారులు శ్రీనివాస్ ఇర్ఫాన్ ఇతర అధికారులు పాల్గొన్నారు

# కాల్వపల్లి ఆదివాసి రైతుల ఆవేదన – "కొత్త పోడు కాదు, పాత భూమికే పట్టాలు ఇవ్వాలి"

**మంగపేట మార్చి 04డీడీ 9 వార్త**

ములుగు జిల్లా, తాడ్వాయి మండలం పరిధిలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన ఆదివాసి పోడు భూముల బాధిత రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. "కొత్త పోడు కొట్టవద్దు, పాత భూమిని సాగు చేసుకోవాలి" అనే నినాదంతోనే ముందుకు సాగుతున్నామని వారు తెలిపారు. గ్రామానికి చెందిన సుమారు 40 కుటుంబాలు గత 30 ఏళ్లుగా కాల్వపల్లిలో నివసిస్తూ వస్తున్నాయని, 2001 సంవత్సరంలో పోడు భూమిని కొట్టి 2004 నుండి నిరంతరం సాగు చేసుకుంటున్నామని రైతులు వెల్లడించారు. పోడు భూమి కొట్టి 25 సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటి వరకు ఎప్పుడూ జేసిబీలు తీసుకుని తమపై దౌర్జన్యానికి రాలేదని, కానీ ఇటీవల ఫారెస్ట్ అధికారులు అకస్మాత్తుగా చర్యలు చేపట్టడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 2004లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి పోడు భూములకు పట్టాలు ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఆయన అకాల మరణంతో ఆ



ప్రక్రియ ముందుకు సాగలేదని పేర్కొన్నారు. అలాగే 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత రాష్ట్ర మంత్రి సీతక్క పోడు భూములకు పట్టాలు ఇస్తానని హామీ ఇచ్చారని రైతులు తెలిపారు. అయితే అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేకపోవడం వల్ల పట్టాలు ఇవ్వలేకపోయారని చెప్పారు. గత పది సంవత్సరాల భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రభుత్వ హయాంలో కూడా తమ సమస్యలు పట్టించుకోలేదని ఆరోపించారు. మంత్రి సీతక్క కొత్తగా అడవిని కొట్టవద్దని చెప్పినట్లు, తాము కూడా కొత్త అడవిని కొట్టలేదని, పాత భూమినే సాగు చేసుకుంటున్నామని రైతులు స్పష్టం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో మంత్రి సీతక్క తమపై దయతలచి పోడు భూములకు పట్టాలు మంజూరు చేసి రక్షించాలని వేడుకున్నారు. ఫారెస్ట్ అధికారులు తమపై అనవసరంగా దాడులు చేస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నారని, ఆదివాసుల పట్ల ఎందుకు చులకనగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని బాధితులు ప్రశ్నించారు. తమ జీవనాధారం అయిన భూమిని కాపాడాలని, ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.

# లైన్మెన్ దివస్ సందర్భంగా విద్యుత్ సిబ్బందికి ఘన సన్మానం

- సిబ్బంది కృషి వల్లే నిరంతర విద్యుత్ సరఫరా
- వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి
- ములుగు ఎస్. ఈ ఆనందం



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

లైన్మెన్ దివస్ సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా కోసం అహర్నిశలు కష్ట పడుతున్న విద్యుత్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ, ప్రమాదాలను లెక్కచేయ కుండా ప్రజలకు నిరంతర విద్యుత్ అందిస్తున్న లైన్మెన్లు మరియు ఫీల్డ్ సిబ్బంది సేవలను అధికారులు ప్రశంసించారు.

ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్ ఇ ఆనందం మాట్లాడుతూ, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి వారి నమ్మకాన్ని మరింత బలోపేతం చేసేలా పని చేయాలని సూచించారు. విద్యుత్ శాఖలో సిబ్బంది అంకితభావం, కృషి వల్లే ప్రజలకు నిరంతర సరఫరా సాధ్యమవుతోందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ రాజు, ఏ డి ఈ ములుగు సబ్ డివిజన్ ఎన్. వేణు గోపాల్, వెంకటాపూర్ ఏ ఈ పి. రమేష్, సబ్ ఇంజనీర్ సాంబరాజు మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సేవలో ఎప్పుడూ ముందుండే విద్యుత్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే సేవాభావంతో పని చేయాలని ఆకాంక్షించారు.



# ఇద్దరు బ్రేక్ డౌన్ లకు సన్మానం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

లైన్మెన్ దివాస్ ను పురస్కరించుకొని ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో ఇద్దరు బ్రేక్ డౌన్ వ్యక్తులకు ఎస్.ఈ ఆనందం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానం జరిగింది. ములుగు డివిజన్ వెంకటాపురం మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన జిముడ రాజు, మిడిదొడ్డి సందీప్ లు బ్రేక్ డౌన్ గా విధుల్లో చేరారు. విధుల్లో చేరినప్పటి నుండి నిరంతరం విద్యుత్ సరఫరా జరిగేందుకు కృషి చేస్తున్న నేపథ్యంలో వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు ఏడిఈ వేణుగోపాల్, సబ్ ఇంజనీరు సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు. తాము చేసిన సేవలను గుర్తించి సన్మానం చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సి సి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ మగ్గిడి స్వరూప శ్రీనివాస్

**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 5:**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామం గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద నుండి ఊరి వరకు సిసి రోడ్డు పనులను సర్పంచ్ మగ్గిడి స్వరూప శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మగ్గిడి స్వరూప శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తున్నానని తెలియజేయడం జరిగింది. దీనిలో భాగంగానే ఊర్లో ఉన్న భక్తులు అభయ ఆంజనేయ స్వామి దేవుడికి దర్శించుకోవడానికి దారికి భక్తులు ఇబ్బంది పడకుండ ఆంజనేయస్వామి గుడి నుండి ఊరి వరకు సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని, రాబోయే కాలంలో కూడా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి మండలంలోని గొప్ప గ్రామంగా చెప్పుకునే విధంగా తీర్చిదిద్దుతానని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం గ్రామానికి సిసి రోడ్డు ఇప్పించినటువంటి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ కు గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరిగిందని గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మగ్గిడి స్వరూప శ్రీనివాస్, ఉప సర్పంచ్ యాదండ్ల సుమన్ మాజీ ఎంపీపీ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉరిమెట్ల రాజలింగం పంచాయతీ కార్యదర్శి ఎస్ కమల ,వార్డ్ సభ్యులు మగ్గిడి రమ్య రమేష్, బూరుగు రాజశేఖర్, వడుకపురం తిరుపతి ,జూల విజయ్ ,కారోబర్ విద్యాకర్, పితాంబరు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా లక్ష్మీ నర్సాపూర్‌లో నాగులమ్మ జాతర రెండో రోజు

**మంగపేట మార్చి 04డీడీ 9వార్త**

మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీ నర్సాపూర్ గ్రామంలో జరుగుతున్న నాగులమ్మ జాతర రెండో రోజు బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో కొనసాగింది. నాగులమ్మ, సడాలమ్మ రాకతో జాతర ముఖ్య ఘట్టం ప్రారంభమైంది. ఉదయం 11 గంటలకు ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యంలో ఆదివాసీ పూజారులు, వడ్డెలు సమీపంలోని గండోర్రె గుట్ట వద్ద నాగులమ్మకు సుమారు రెండు గంటల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదే సమయంలో పూజారులు ఎర్రెట్టల గుట్ట వద్ద సడాలమ్మకు పూజలు చేసి, అర్థి బిడ్డల డోలు వాయిద్యాల నడుమ నాగులమ్మ, సడాలమ్మలను గ్రామానికి తీసుకొచ్చారు. గ్రామంలో డాలు, జెండాలతో ఘన స్వాగతం పలికిన అనంతరం, రమణక్కపేట సమీపంలోని గోదావరి నది వద్దకు చేరుకుని పూజారులు ఏడు చెలిమలు తీసి, వివిధ దళాలతో అభిషేకాలు, పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం అమ్మవారిని నాగులమ్మ ఆలయానికి తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్టించారు. రాత్రి 8 గంటలకు చుంచుపల్లి గ్రామం నుండి అమ్మవారికి చెందిన అవిరేణి కుండలను ఆదివాసీ మహిళలు ఆలయానికి సమర్పించారు. ఆలయ ధర్మకర్త, మేనేజింగ్ ట్రస్టీ మరియు ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి పూజ కార్యక్రమాలను పర్యవేక్షించగా, పూజారులు సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క, చౌళం భవాని, మడకం సుప్రజ, పోలిశెట్టి స్వరూప, వడ్డెలు కోర్స శ్రీకాంత్, మూయబోయిన శివ, తుర్స చిన్నబ్బాయి, కారం రాజేష్ తదితరులు పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి, మడకం రాజేశ్వర్ రావు, చౌళం వెంకటేశ్వర్లు, కొమరం మాధవ రావు, కొమరం పాపారావు, ఇరప రామకృష్ణ, ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.







# ఉత్తమ ఉద్యోగిగా నీటిపారుదలశాఖ వర్క్ ఇన్స్పెక్టర్ బజ్జూరి రమణారెడ్డి

- బజ్జురి రమణారెడ్డి నీ ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్
- టిజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు చేతుల మీదుగా అవార్డు అందుకున్న రమణారెడ్డి



**బోనకల్,మార్చి 04,(డీడీ9 వార్త):**

మండలంలో ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయంలో వర్క్ ఇన్స్పెక్టర్ గా గత 16 సంవత్సరముల నుంచి విధి నిర్వహణలో అంకితభావం,అత్యుత్తమ సేవలందించిన బజ్జురి రమణారెడ్డి ఉత్తమ ఉద్యోగిగా అవార్డు సాధించారు,రమణారెడ్డి విధి నిర్వహణలో మండలంలో రైతులతో కలివిడిగా ఉంటూ ప్రతి చివరి ఆయకట్టు భూములకు తిరుగుచు నీటి పంపిణీ చేయడంలో కీలక పాత్ర పోషిస్తు తన విధులను సక్రమంగా నిర్వర్తించి రైతులు మన్నలను పొందుతూ విమర్శలకు తావు లేకుండా ముందుకు సాగుతూ ఉండేవాడు, ఎలివేషన్ శాఖ కార్యాలయంలో వర్క్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న బజ్జూరి రమణారెడ్డినీ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేసి అవార్డును అందజేశారు,ఆ అవార్డును బుధవారం టిజీవో రాష్ట్ర అధ్యక్షులు టిఈజెఏసి రాష్ట్ర సెక్రటరీ జనరల్, డిప్యూటీ సీఈఓ ఏలూరు శ్రీనివాసరావు చేతుల మీదుగా రమణారెడ్డికి ప్రశంసా పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగి తన కలను సాకారం చేసుకోవడంలో ఎంతో కష్టపడి ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా గవర్న మెంట్ కి ఉత్తమ సేవ చేసినందుకు గుర్తింపుగా జిల్లా కలెక్టర్ పంపిన ఈ అవార్డును తన చేతుల మీదుగా రమణారెడ్డికి ప్రధానం చేయడం చాలా గర్వంగా ఉందన్నారు,అటు అసోసియేషన్ లో అనేక పదవులు నిర్వహిస్తూ, ప్రస్తుతం ఇరిగేషన్ శాఖలో జిల్లా అధ్యక్షులుగా కొనసాగడం,తన విధి నిర్వహణ పర్వంలో కలెక్టర్ నుంచి ఈ సత్కారం పొందడం చాలా సంతోషం కలిగించిందన్నారు ,ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న రమణారెడ్డికి బోనకల్ ఇరిగేషన్ సబ్ డివిజన్ డిఈఈ తమ్మవరపు వెంకటేశ్వర్లు,ఏఈఈ సామ్రాట్,ఏడుకొండలు,ఆఫీసు సిబ్బంది,తన సహచర ఉద్యోగులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు,వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు,వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు రమణారెడ్డికి అభినందనలు తెలియజేశారు.



# వెంకటేశ్వర స్వామి కళ్యాణం కమనీయం...

**మంగపేట మార్చి04డీడీ 9 వార్త**

ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండల కేంద్రం లోని స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ సభ్యులు నాసిరెడ్డి సాంబశివ రెడ్డి - స్నేహలత దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ, స్వామివారిని దర్శించుకుని కళ్యాణ మహోత్సవానికి హాజరుకావడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. స్వామివారిపై ఉన్న భక్తితో కళ్యాణ సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించినట్లు తెలిపారు. సమాజ శ్రేయస్సు, సకల జనులకు ఆయురారోగ్యాలు, సుఖ శాంతులు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, పురోహితులు, సాంబశివరెడ్డి వ్యక్తిగత సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఏడాది స్వామివారి కళ్యాణాన్ని వీక్షించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చి భక్తి పరవశంలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం అంతా గోవింద నామస్మరణలతో మార్మోగింది.



# చిన్నపెండ్యాల గ్రామ అభివృద్ధికి బిజెపి నాయకుల కృషి – కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి నివేదిక సిద్ధం

**జనగామ మర్చి 4(డిడి 9వార్త )**

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్‌గా గెలిచిన దివ్యాంగురాలైన ఇల్లందుల తిరుపతమ్మను అభినందిస్తూ, గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు G. కిషన్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే.

ఆయన ఆదేశాల మేరకు ఈరోజు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇల్లందుల తిరుపతమ్మ, ఉపసర్పంచ్ తాళ్ళపల్లి సంతోష్ గౌడ్ మరియు స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన వార్డు సభ్యులను సన్మానించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి డీపీఆర్ (DPR) సిద్ధం చేసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారికి సమగ్ర నివేదిక అందజేస్తామని పెరుమాండ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గంటె ఉపేందర్ యాదవ్, కిసాన్ మోర్చా హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు దుస్స రాములు, ఎస్టీ మోర్చా రాష్ట్ర నాయకులు గుగులోత్ మధు నాయక్, వల్లాల శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకటాపూర్ లో వెలుగులు నింపుతున్న సూరీడు

- **రాత్రనకా పగలనకా సేవలు**
- **అన్మేన్డ్ గా విధులు నిర్వర్తిస్తున్న గొదిర సూరి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన గొదిరే సూరి విధినిర్వహణలో ఎంతో నిబద్ధతగా వ్యవహరిస్తున్నారు. రాత్రనకా పగలనకా విధినిర్వహణ చేస్తూ అటు ప్రజలు, ఇటు అధికారుల మన్ననలు పొందుతున్నారు. గత ఆరు సంవత్సరాలుగా ఆయన చేసిన సేవలను గుర్తించిన విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు లైన్మెన్ దివాస్ రోజున పురస్కరించుకొని వెంకటాపూర్ సబ్ స్టేషన్ లో బుధవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. వెంకటాపూర్ క్లస్టర్లో విధి నిర్వహణ చేపట్టే సూరి ఎక్కడ విద్యుత్ సమస్య ఏర్పడిన ఎంత రాత్రి అయినా వచ్చి ఆ సమస్యను పరిష్కరించి విద్యుత్ అంతరాయం లేకుండా చూస్తారు. ఆయన చేసే సేవలను ఈ ప్రాంతంలో రైతులు, వినియోగదారులు అభినందిస్తారు. ఈ సందర్భంగా సూరి మాట్లాడుతూ తాను చేసే సేవలను గుర్తించి విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు తనకు సన్మానం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు



ఆయన పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ములుగు జిల్లా ఎస్. ఈ ఆనందం, ములుగు ఏడిఈ వేణుగోపాల్, ఏఈ రమేష్, సబ్ ఇంజనీర్ సాంబరాజు తదితరులు పాల్గొన్నారు. సన్మాన గ్రహీతకు తోటి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# పాలకుడు కాదు.. ప్రజా సేవకుడు

- **జీతాల్లేక కార్మికుల సమ్మె.. రంగంలోకి దిగిన సర్పంచ్**
- **సొంతంగా చెత్త సేకరించి ట్రాక్టరుకు ఎత్తిన వైనం**

**అశ్వాపురం, మార్చి 04 ( డిడి9 వార్త ) "**

నేను ఈ ఊరికి పాలకుడిని కాదు.. మీలో ఒకడిని, మీ సేవకుడిని" అని నిరూపించుకున్నారు ఆనందాపురం సర్పంచ్ ముర్రం సమ్మయ్య. పంచాయతీ కార్మికులు లేక గ్రామం అపరిశుభ్రంగా మారుతుంటే, ఎవరికోసం ఎదురుచూడకుండా తానే స్వయంగా చీపురు పట్టి రోడ్లను ఊడ్చడమే కాకుండా, ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించి అందరినీ ఆశ్చర్యపరిచారు.

**అసలేం జరిగిందంటే..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ఆనందాపురం గ్రామ పంచాయతీలో పనిచేసే కార్మికులకు గత కొన్ని నెలలుగా వేతనాలు అందడం లేదు. దీంతో కుటుంబ పోషణ భారమై, నిరసనగా బుధవారం కార్మికులు విధులకు హాజరుకాలేదు. ఫలితంగా గ్రామంలో పారిశుధ్య పనులు నిలిచిపోయాయి. వీధులన్నీ చెత్తాచెదారంతో నిండిపోయే పరిస్థితి తలెత్తింది.

**ప్రభుత్వంపై విమర్శలు..**

గ్రామస్తులు ఇబ్బంది పడకూడదని భావించిన సర్పంచ్ సమ్మయ్య, ఉదయాన్నే ట్రాక్టరుతో వీధుల్లోకి వచ్చారు. ఇంటింటికి తిరుగుతూ చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పంచాయతీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని విమర్శించారు. నెలల తరబడి వేతనాలు చెల్లించకపోతే కార్మికులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం 'మొద్దునిద్ర' వీడి, తక్షణమే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



హోదాను పక్కనపెట్టి, సామాన్యుడిలా మురికి కాలువలు శుభ్రం చేస్తూ, చెత్తను ఎత్తుతున్న సర్పంచ్‌ను చూసి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, చేతల ద్వారా పరిష్కరించిన సమ్మయ్య ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలిచారని స్థానికులు కొనియాడుతున్నారు.

# వార్డు అధికారులు ప్రజలకు వారధిగా పనిచేయాలి

- **మేయర్ మహంకాళి స్వామి**
- **స్వచ్ఛ రామగుండం లక్ష్యంగా కృషి చేయాలి**
- **మార్చిలోపు వందశాతం పన్ను వసూళ్లకు ఆదేశం**



**పెద్దపల్లి బ్యూరో, మార్చి 04, (డీడీ9 వార్త):**

రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో నగర మేయర్ మహంకాళి స్వామి వార్డు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. డివిజన్ ప్రజలు మరియు నగర పాలక సంస్థ మధ్య వారధిగా బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. శానిటేషన్ నిర్వహణతో పాటు ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. స్వచ్ఛ రామగుండంగా నగరాన్ని తీర్చిదిద్దేందుకు సమన్వయంతో కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ నెలతో ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఆస్తి పన్ను వసూళ్లు ఆశించిన స్థాయిలో లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్చి నెలాఖరులోపు వంద శాతం పన్ను వసూళ్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే నీటి బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ రుసుములు కూడా లక్ష్యాలకు అనుగుణంగా వసూలు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు రోజువారీగా వసూళ్ల పురోగతిని సమీక్షించాలని, నగర పాలక సంస్థ ఆదాయాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవడంతో పాటు కొత్త ఆదాయ మార్గాలను అన్వేషించాలని మేయర్ సూచించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.వి. రామన్, అసిస్టెంట్ మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.





# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

- గోదావరి ఇన్‌టేక్ వెల్ వద్ద జీఎం లలిత్ కుమార్ పరిశీలన
- ఆర్జీ–1,2,3 సహా సింగరేణి ప్రాంతాలకు నిరంతర తాగునీటి సరఫరాపై సమీక్ష

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 04, (డీడీ9 వార్త):**

వచ్చే వేసవి కాలంలో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ బుధవారం స్థానిక గోదావరి నది వద్ద ఉన్న ఇన్‌టేక్ వెల్‌ను పరిశీలించారు. నిల్వ నీటి పరిస్థితి, పంపుల పనితీరు, వర్షాల వల్ల దెబ్బతిన్న కట్టల పునరుద్ధరణ ఏర్పాట్లను సమీక్షించారు.

వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో ఆర్జీ-1, 2, 3, అడ్రియాల, సెంటినరి కాలనీ, 8 ఇన్‌క్లైన్ కాలనీ, విట్టల్ నగర్, గంగనగర్ తదితర సింగరేణి ప్రాంతాలు మరియు పరిసర ప్రాంతాలకు తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ..., ప్రతి సంవత్సరం సింగరేణి కాలరీస్ నుంచి ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా సరఫరా చేస్తున్నామని, ఈ సంవత్సరం కూడా అందరికీ సమృద్ధిగా నీరు అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మేడిపల్లి ఓసి నుంచి గంగనగర్ ఫిల్టర్ బెడ్ వరకు నీటిని తరలించి అక్కడి నుంచి పంపింగ్ చేయనున్నట్లు చెప్పారు. అలాగే ఓసి-5లో కొత్తగా బోర్లు వేస్తున్నామని, ఆ నీటిని 5 ఇన్‌క్లైన్ ఫిల్టర్ బెడ్‌కు అనుసంధానం చేస్తున్నట్లు వివరించారు.

భూగర్భ గనులు, ఓపెన్‌కాస్ట్ గనులు మరియు గోదావరి నీటిని సమన్వయం చేస్తూ సింగరేణి కాలరీలు మరియు పరిసర ప్రాంతాలకు నీటి సరఫరా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వేసవి దృష్ట్యా ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం కె చంద్రశేఖర్, డివై జీఎం (సివిల్) కేడియన్ వరప్రసాద్, మేడిపల్లి ఓసి మేనేజర్ A. మల్లికార్జున్, గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్ లు వార్డుమెంబెర్లు ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలు అందించాలి

- నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు శిక్షణా తరగతులు ప్రారంభించిన ఎమ్మెల్యే జారే...
- గ్రామపంచాయతీ వ్యవస్థ గ్రామ అభివృద్ధికి పునాదిరాయి..
- గ్రామపంచాయతీ సర్పంచులతో వార్డు సభ్యులు,వార్డుసమస్యలను సమన్వయంగా పనిచేయాలి...

**అశ్వరావుపేట:మార్చి04 (డిడి9 వార్త)**

అశ్వారావుపేట రైతు వేదికలో గ్రామపంచాయతీ ఎన్నికలలో తాజాగా విజయం సాధించిన వార్డు సభ్యుల కోసం మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి ఈ శిక్షణ మూడు విభాగాలు గా నిర్వహించబడునుండి తొలి విడత కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వ్యవస్థ గ్రామ అభివృద్ధికి పునాది రాయి వంటిదని మౌళిక వసతులు ప్రాథమిక అంశాల్లో వార్డు సభ్యుల పాత్ర కీలకమని స్పష్టం చేశారు ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి ధర్మ



మని ప్రజా అవసరాలకు అనుగుణంగా పనిచేస్తేనే గ్రామాలు సమగ్ర అభివృద్ధి సాధిస్తాయని పేర్కొన్నారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలంటే గ్రామాల్లో పటిష్టమైన నాయకత్వం అవసరమన్నారు గ్రామాల్లో ఎదురయ్యే సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు

ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు, ఎంపీడీవో అప్పారావు, ఎంపీఓ రామకోటారెడ్డి , గ్రామపంచాయతీ కార్యదర్శులు, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ శాఖలో నిరంతర విద్యుత్ సరఫరా కు నిత్య కృషివలుడు

- నిబద్ధతకు కేరాఫ్ రాపెల్లి కృష్ణాకర్
- వినియోగదారులు, రైతుల పక్షపాతి
- విద్యుత్ సమస్య ఎక్కడ ఉంటే అక్కడే ప్రత్యక్షమం
- క్షణాల్లో విద్యుత్ సమస్య పరిష్కారం
- ప్రజలు అధికారుల మన్ననలు పొందుతున్న అధికారి
- వెంకటాపూర్ విద్యుత్ శాఖలో వెలుగుతున్న ఐకాన్



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వెంకటాపూర్ క్లస్టర్, లక్ష్మీదేవి పేట సబ్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న రాపల్లి కృష్ణాకర్ విధినిర్వహణలో ఎంతో నిబద్ధత కనబరుస్తున్నారు. విద్యుత్ సరఫరా లో ఎక్కడ సమస్య ఏర్పడిన వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. 2007 నుండి 2019 వరకు వెళుతుల్ల పల్లి సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా విధులు నిర్వర్తించిన కృష్ణకర్ కు 2019లో జేఎల్ఎం గా ప్రమోషన్ రావడం జరిగింది. లక్ష్మీదేవి పేట సబ్స్టేషన్లో జేఎల్ఎం గా నియమించబడ్డ సదరు అధికారి ఎంతో క్రమశిక్షణ, అంకిత భావంతో వ్యవహరించి అటు అధికారులు ఇటు ప్రజల మన్ననలు పొందుతున్నారు. 2024లో జేఎల్ఎం నుండి ఏఎల్ఎం గా ప్రమోషన్ పొందిన కృష్ణకర్ ను లైన్మెన్ దివాస్ రోజును పురస్కరించుకొని ములుగు జిల్లా ఎస్సీఈ ఆనందం శాలువాతో సత్కరించి అభినందించారు. గత 20 ఏళ్లుగా ఆయన చేస్తున్న సేవలను ఆనందం కొనియాడారు. వెంకటాపూర్ మండలంలో తన పరిధిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మరమ్మతు చేపట్టడం రైతాంగానికి త్రీఫేస్ కరెంటు ఇవ్వడంలో అతని కృషిని అభినందించక తప్పదు. కృష్ణకర్ చేసిన సేవలను గుర్తించిన విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు అతనికి శాలువాతో ఘనంగా సత్కరించారు. కాగా ఈ సందర్భంగా కృష్ణాకర్ మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి తనను సత్కరించిన విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కుసుంబాయి తండా గ్రామ పంచాయతీ భవనానికి నిధుల కోసం ఎమ్మెల్యేకు వినతి

**జనగామ మార్చి 4 (డిడి9 వార్త ) బ్యూరో**

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం పరిధిలోని కుసుంబాయి తండా గ్రామ ప్రజలు తమ గ్రామ పంచాయతీకి శాశ్వత భవనం నిర్మాణానికి తక్షణ నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కోరారు.

గ్రామ పంచాయతీకి సొంత భవనం లేకపోవడంతో ప్రస్తుతం తాత్కాలిక ప్రదేశంలో కార్యాచరణలు నిర్వహిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. ఈ కారణంగా గ్రామ సభలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పన్నుల వసూళ్లు, ప్రజల ఫిర్యాదుల స్వీకరణ వంటి కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

భవనం లేకపోవడం వల్ల రికార్డుల భద్రత, సమావేశాల నిర్వహణ, ప్రజలకు సేవల అందుబాటు వంటి అంశాల్లో సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామ సర్పంచ్ కోర్ర స్వరూప రాజేందర్ నాయక్ వెల్లడించారు. శాశ్వత పంచాయతీ భవనం నిర్మాణం జరిగితే గ్రామ అభివృద్ధి పనులు వేగవంతమవుతాయని వారు అభిప్రాయపడ్డారు.

ఈ నేపథ్యంలో కుసుంబాయి తండా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తక్షణమే నిధులు మంజూరు చేసి, సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని వినతిపత్రం ద్వారా కోరారు. త్వరితగతిన సానుకూల నిర్ణయం తీసుకుని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.




# పోలీసుల ద్వంద్వ వైఖరి సరికాదు

- టి ఆర్ పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్

**భూపాలపల్లి మార్చ్ 4 ( డిడి 9 వార్త )**

జిల్లాలోని కాటారం పోలీసుల వైఖరి చిత్రంగా ఉందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టి ఆర్ పి ) జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ అన్నారు. గత నెల 19 న కాటారం మండలంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా స్థానిక ప్రజలు ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. దేశం కోసం, ధర్మం కోసం అనుక్షణం తపించిన మహాయోధుడు శివాజీ మహారాజ్ జీవితం స్ఫూర్తి గా హనుమాన్ దేవాలయం నుండి శోభాయాత్ర నిర్వహించారు. . యాత్ర నిర్వాహకులపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయడం విడ్డూరంగా ఉందని , ఒకే సామాజిక వర్గానికి చెందిన వారి పై కేసులు నమోదు చేయడంచాలా దురదృష్టకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. . అదే నెలలో ఒక రాజకీయ పార్టీ నాయకుడి పుట్టినరోజు వేడుకల సందర్భంగా జాతీయ రహదారిపై భారీ బైక్ ర్యాలీ నిర్వహించారని,ఆ ర్యాలీకి సంబంధించిన ఫోటోలు, వీడియోలు వివిధ ప్రసార మాధ్యమాల్లో,సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారంలో ఉన్నప్పటికీ, సుమోటో గా కేసు నమోదు చేయలేదు కానీ శివాజీ మహారాజ్ జయంతి శోభాయాత్ర పై మాత్రం కేసులు నమోదు చేయడం లో పోలీసుల ద్వంద నీతి స్పష్టంగా కనిపిస్తున్నదని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రజలందరికి ఒకే న్యాయం, ఒకే చట్టం వర్తించాలని, చట్టం అమలు విషయంలో ఎటువంటి పక్షపాతం లేకుండా వ్యవహరించాలని పోలీసుల కు రవి పటేల్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, సమాన న్యాయం జరగాలని డిమాండ్ చేస్తోందన్నారు ఆయన వెంట సురేందర్, శేఖర్, ప్రణయ్, మోహన్ లు ఉన్నారు.



# మాదిగలకు రాజ్యసభ ఇవ్వాలి

**భూపాలపల్లి మార్చి 4 ( డిడి 9 వార్త )**

మాదిగలకు రాజ్యసభ టికెట్ కేటాయించాలంటూ బుధవారం నాడు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎం ఆర్ పి ఎస్ ) ఆధ్వర్యం లో ఆందోళన నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించిన శ్రేణులు అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ కు వినతి పత్రం అందజేశారు.ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకుడు జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, గాజుల బిక్షపతి మాదిగ, దోర్నాల రాజేందర్ మాదిగ మడిపల్లి సుమన్ మాదిగ, మంద కిరణ్ మాదిగ,మంద తిరుపతి మాదిగ, ఎర్ర భద్రయ్య, సిరిపంగ చంటి మాదిగ, అల్లూరి చందు మాదిగ,మంచినీళ్ల వైకుంఠం మాదిగ,నేర్పటి రమేష్ మాదిగ లతో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# జనగామ పట్టణంలో వైష్ణవి హై స్కూల్ సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని శ్రీవిద్య శ్రీధర్ పద్మాకర్

**జనగామ మార్చి4(డిడి9) వార్త**

జనగామ వైష్ణవి హై స్కూల్, శాఖలో సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా మరియు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శ్రీవిద్య మరియు శ్రీధర్ సమర్థమైన మార్గదర్శకత్వంతో నిర్వహించారు . వారి ప్రణాళిక, కృషి మరియు మార్గనిర్దేశం వల్ల విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో, సృజనాత్మకంగా తమ ప్రాజెక్టులను సిద్ధం చేశారు.

ఎ జి ఎం పద్మాకర్ ప్రోత్సాహం మరియు సహకారంతో విద్యార్థులు వివిధ శాస్త్రీయ నమూనాలు, పరిశోధనాత్మక ప్రాజెక్టులు మరియు వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, విద్యుత్ ఉత్పత్తి, ఆరోగ్యం, సాంకేతికత తదితర అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఈ సైన్స్ ఫేర్‌ను ప్రిన్సిపాల్ శ్రీ సురేందర్ నాథ్ సమర్థంగా నిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు పతకాలు మరియు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, పరిశోధనా నైపుణ్యం మరియు సృజనాత్మకతను పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించినారు .

# రాష్ట్రస్థాయి కరాటే విజేతలకు ఘన సన్మానం

- **పసర ఎస్ఐ తాజొద్దీన్ చేతుల మీదుగా మెడల్స్, నగదు ప్రోత్సాహకాలు**

**గోవిందరావుపేట, మార్చి 4 ( డి డి 9 వార్త ):**

మండల పరిధిలోని దుంపల్లిగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో బుధవారం ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఇటీవల మేడారం జంపన్న భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సూర్య షో టో కాన్ కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

సర్పంచ్ సీతారాం నాయక్



అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పసర ఎస్ఐ తాజొద్దీన్ విజేతలకు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకే కాదు, గ్రామానికీ గౌరవం తీసుకువచ్చిన విద్యార్థులను అభినందించారు. పోటీల్లో ప్రథమ స్థానం శ్రవనసింధు, నూతన; ద్వితీయ స్థానం సాయి ప్రియా, స్వేచ్ఛ; తృతీయ స్థానం శరణ్య సాధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ విద్యార్థులు భవిష్యత్తులో జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షిస్తూ రూ.7,000 నగదు ప్రోత్సాహకంగా అందజేశారు. అదేవిధంగా సర్పంచ్ సీతారాం నాయక్ మరియు గ్రామస్తుల తరఫున మరో రూ.7,000 ఆర్థిక సహాయం అందించడం విశేషం. కార్యక్రమంలో ఎంఈఓ దివాకర్, హెడ్మాస్టర్ తిరుపతి, గ్రామ పెద్దలు సూది రెడ్డి జనార్ధన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కట్ల జనార్ధన్ రెడ్డి, ములుగు జిల్లా సూర్య షో టో కాన్ కరాటే కోచ్ గొంది మొగిలి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు రాష్ట్రస్థాయిలో సత్తా చాటడం అభినందనీయం అని పలువురు పేర్కొన్నారు. ఈ సన్మానం మరింత ఉత్సాహాన్ని నింపిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# పానుగంటి వారి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న తాటి వెంకటేశ్వర్లు

**అశ్వరావుపేట:మార్చి04 (డిడి 9 వార్త)**

అశ్వరావుపేట మండలం వినాయకపురం చిలకలగండి ముత్యాలమ్మతల్లి ఆలయం వద్ద తిరుమలకుంట గ్రామానికి చెందిన పానుగంటి చెన్నారావు గారి మనవడు లక్ష్యశ్రీ సాత్విక్ మొదటి పుట్టినరోజు వేడుకలు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసిన బూర్గంపహాడ్,అశ్వారావుపేట అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు గారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జుజ్జూరు వెంకన్న బాబు, మాజీ సర్పంచ్ పొట్ట రాజులు ,బొలికొండ చెన్నారావు , పానుగంటి లక్ష్మణరావు ,పానుగంటి చెన్నకేశవులు, సాయికుమార్ , జుజ్జూరి ముత్యాలరావు , మడకం వెంకన్న బాబు, కోర్స ప్రతాప్, పొట్ట రాము, కొనకళ్ళ శ్రీనివాస్, తిరుమలకుంట బిఆర్ఎస్ పార్టీ యూత్ సభ్యులు పానుగంటి చెన్నా , పానుగంటి వంశీ , శ్రీకాంత్ , కిరణ్ , మహేష్ , కిషోర్ , నాగబాబు



, సాయి ప్రకాష్ , తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు...



# ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో కొత్తపల్లి సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

**జనగామ మర్చి 4(డిడి 9వార్త )**

కడియం శ్రీహరి గారి సమక్షంలో లింగాలఘనపురం మండలం కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గాదెపాక విష్ణు గారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో అధికారికంగా చేరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి మండల నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ అమ్మ క్యాంటీన్

**జనగామ మార్చి 4(డిడి9) వార్త**

జనగామ*ఈరోజు ఎండి అఫ్రోజ్ పుట్టినరోజు సందర్భంగా మానవతా దృక్పథంతో జనగామ జిల్లా ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి అన్న ప్రసాద వితరణ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ గారు మాట్లాడుతూ ఈరోజు అన్న ప్రసాద వితరణ నిరుపేదలకు అందించినందుకు వారి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకి స్నేహితులకి మరియు అమ్మ పౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు నిరంతరం పాల్గొంటూ ఇతరులకి ఆదర్శంగా నిలుస్తున్న అఫ్రోజ్ కి మరొకసారి పుట్టినరోజు శుభాకాంక్షలు అమ్మ ఫౌండేషన్ టీం తరపున తెలియజేయడం జరిగింది. ఎంతోమంది ఆకలి తీర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు ప్రజలు యువత భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా సాటి మానవునికి మతిస్థిమితం లేని వారికి అనాధలకు నిరుపేద కుటుంబాలకు అక్కున చేర్చుకోవాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, మద్దెల కార్తీక్ బింగి నరసింహులు, గుగులోత్ ప్రభాకర్ ఎండి అఫ్రోజ్ పల్లె హరీష్ ఎండి యాకుబ్ లకన్ సింగ్ చిన్న, కొయ్యడ విశ్వ,, బ్లెస్సి తదితరులు పాల్గొన్నారు



# జనగామ గ్రహణానంతరం శుద్ధి పూజలు

**జనగామ మార్చి 4(డిడి9) వార్త**

జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ లోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో మంగళవారం సంపూర్ణ చంద్రగ్రహణం అనంతరం బుధవారం ప్రత్యేక శుద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. గ్రహణం సందర్భంగా మంగళవారం రోజున మధ్యాహ్నం మధ్యాహ్నం ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేసి, నేడు బుధవారం ఉదయం శాస్త్రోక్తంగా ప్రోక్షణ, పుణ్యాహవాచనం, మహాభిషేకం



నిర్వహించిన ఆలయ అయ్యగారు.అయ్యగారు సాంబమూర్తి శర్మ మొదటగా వినాయకుడి పూజ నిర్వహించి, అనంతరం శివపార్వతులను పువ్వులతో ప్రత్యేకంగా అలంకరించి, స్వామివారికి నైవేద్యంగా చూపించిన తీర్థ ప్రసాదములు, పూలు, పండ్లు భక్తులకు ప్రసాదంగా ఇచ్చి ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది.

ఇట్టి పూజ కార్యక్రమంలో పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

"నమః పార్వతీపతయే హర హర మహాదేవ శంభో శంకర" నామస్మరణతో దేవాలయ ప్రాంగణం మారుమోగింది.

ఇట్టి పూజా కార్యక్రమంలో

రాణి, విజయ, ప్రమీల, రాజు, సాంబన్న, చుంచు శ్రీకాంత్, నిఖిల్, చారి, మహేష్ పాల్గొన్నారు.

# పస్రా గ్రామంలో బస్ షెల్టర్ల వద్ద ఆగుతున్న బస్సులు

- **సర్పంచ్ సుమలతకు,, పసర ఎస్సై తాజొద్దీన్ కు ప్రయాణికుల కృతజ్ఞతలు**
- **ప్రయాణికుల్లో ఆనందం వ్యక్తం**



**గోవిందరావుపేట, మార్చి 4 (డిడి 9 వార్త)**

పస్రా గ్రామంలో బస్సుల ఆగే విధానంలో కీలక మార్పులు చోటుచేసుకోవడంతో గ్రామ ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితంవరకు హనుమకొండ, ఏటునాగారం వైపు వెళ్లే బస్సులు గ్రామంలోని చౌరస్తా వద్దే ఆగేవి. దీంతో ట్రాఫిక్ జామ్ అవడంతో పాటు,ఎండలోనూ, వానలోనూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోనాల్సి వచ్చేది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు ఆశ్రయం లేక ఇబ్బందిపడే పరిస్థితి నెలకొంది.

గ్రామపంచాయతీ ఎన్నికల అనంతరం కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ భూక్య సుమలత గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. వార్డు సభ్యులతో చర్చించి బస్సులు బస్ షెల్టర్ల వద్దే ఆగేలా తీర్మానం చేశారు.తీర్మానం మేరకు హనుమకొండ వైపు వెళ్లే బస్సులు బస్ షెల్టర్ వద్ద, ఏటునాగారం వైపు వెళ్లే బస్సులు గ్రామపంచాయతీ సులభ్ కాంప్లెక్స్ సమీపంలో ఆగే విధంగా చర్యలు అమలు చేశారు. ఈ చర్యలకు తెలంగాణ స్టేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ అధికారులు సహకరించగా, స్థానిక ఎస్సై తాజొద్దీన్ సమన్వయం కల్పించారు.ప్రస్తుతం ప్రయాణికులు ఎండ, వానలకు గురికాకుండా బస్ షెల్టర్లలోనే సౌకర్యంగా బస్సుల కోసం వేచి ఉండగలుగుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, దినసరి ప్రయాణికులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ గ్రామపంచాయతీ ప్రతినిధులకు, ఎస్సై తాజుద్దీన్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

గ్రామ అభివృద్ధి దిశగా తీసుకున్న ఈ నిర్ణయం పస్రా గ్రామ ప్రజలకు ఉపశమనం కలిగించడమే కాకుండా, ప్రజాపాలనపై విశ్వాసాన్ని మరింత బలపరిచింది.

# మార్చి 30న ఇందిరా పార్క్‌లో మాదిగ దండోరా మహా నిరాహార దీక్ష

**జనగామ మర్చి 4(డిడి 9 వార్త ) బ్యూరో**

ఎస్సీ సంక్షేమ పథకాల అమలు, దళితుల హక్కుల సాధన కోసం మార్చి 30న ఇందిరా పార్క్ లో మాదిగ దండోరా ఆధ్వర్యంలో మహా నిరాహార దీక్ష నిర్వహించనున్నట్లు నాయకులు ప్రకటించారు.

MRPS జనగామ జిల్లా అధ్యక్షులు మేడ స్వామి మాదిగ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి ప్రభాకర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

దళిత కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సాయం, అర్హులకు 3 ఎకరాల భూమి కేటాయింపు, ఎస్సీ కార్పొరేషన్‌కు రూ.15,000 కోట్లు నిధుల కేటాయింపు, అసైన్డ్ భూముల పరిరక్షణ, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25% ఉచిత విద్య అమలు వంటి డిమాండ్ల సాధనకై ఈ దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. వేలాదిగా తరలి వచ్చి దీక్షను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.మార్చి 30న ఇందిరా పార్క్‌లో మాదిగ దండోరా మహా నిరాహార దీక్ష

ఎస్సీ సంక్షేమ పథకాల అమలు, దళితుల హక్కుల సాధన కోసం మార్చి 30న ఇందిరా పార్క్ లో మాదిగ దండోరా ఆధ్వర్యంలో మహా నిరాహార దీక్ష నిర్వహించనున్నట్లు నాయకులు ప్రకటించారు.

MRPS జనగామ జిల్లా అధ్యక్షులు మేడ స్వామి మాదిగ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కరపత్రం విడుదల చేశారు.

దళిత కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సాయం, అర్హులకు 3 ఎకరాల భూమి కేటాయింపు, ఎస్సీ కార్పొరేషన్‌కు రూ.15,000 కోట్లు నిధుల కేటాయింపు, అసైన్డ్ భూముల పరిరక్షణ, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25% ఉచిత విద్య అమలు వంటి డిమాండ్ల సాధనకై ఈ దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. వేలాదిగా తరలి వచ్చి దీక్షను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా MRPS రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి ప్రభాకర్ మాదిగ హాజరవగా MRPS జనగామ నియోజకవర్గఇంచార్జి జిల్లా నరేష్

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గఇంచార్జ్ పార్నంది రమేష్ మాదిగ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి విష్ణు మాదిగ మరియు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు





# అంగన్వాడీ చిన్నారులకు కుర్చీలు అందజేసిన వెలుగు యూత్ సొసైటీ

**జనగామ మార్చి 4(డిడి 9వార్త ) బ్యూరో**

వెలుగు యూత్ సొసైటీ ఆధ్వర్యంలో రఘునాథ్‌పల్లి స్టేషన్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రానికి 20 కుర్చీలు బహూకరించారు. అంగన్వాడీలో సుమారు 20 మంది చిన్నారులు ఉండగా, కూర్చోవడానికి సరైన సదుపాయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు టీచర్ అరుణ తెలిపారు.

చిన్నారుల అవసరాన్ని గుర్తించిన వెలుగు యూత్ సభ్యులు వెంటనే స్పందించారు. ముఖ్యంగా శ్రీ సాయి ఎలక్ట్రానిక్స్ యజమాని గండికోట మహేందర్ ముందుకు వచ్చి 20 కుర్చీలను అంగన్వాడీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో జీ శివ, వరదాడి కళ్యాణ్, గండికోట సాంబరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు. స్థానికులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, చిన్నారుల కోసం ముందుకు వచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.



# విజయ్ దేవరకొండ –రష్మిక మందన్నా వివాహ రిసెప్షన్ వేడుకకు ఎమ్మెల్యే Dr. పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ మర్చి 4(డిడి 9వార్త )**

కుటుంబ సమేతంగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి దాంపత్య జీవితం ఆనందమయంగా, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.

రిసెప్షన్ కార్యక్రమం వైభవంగా నిర్వహించబడగా, సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, సన్నిహితులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆహ్వానితులతో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా మాట్లాడి, దంపతులకు తన ఆశీస్సులు అందజేశారు.

# కాల్వపెల్లిలో పోడు మంటలు...!!



- గొత్తెకోయలబతుకుబాటపై ఫారెస్టు అధికారులపైచాశాసికం,,,
- గడసిన 25 ఏఅడ్లుగా ఇక్కడ గుడిసెలు వేసుకుని ఉన్నాం,,
- ఇన్ని ఏండ్లు ఏం చేశారని ప్రశ్నించిన గొత్తెకోయలు,,,
- గొత్తెకోయల జోలికి పోవద్దన్న సీతక్క ఆదేశాలు బుట్ట దాఖలు,,,
- భూపాలపెల్లి ఫారెస్టు అధికారుల దాస్టికం,,
- మళ్లీ దాడులపునావృతం చేస్తే బాగుండదు,,
- ఆదివాసీ విద్యార్థి సంఘంరాష్ట అద్యక్షుడుకొప్పులరవిహెచ్చరిక,,,





**ఏటూరునాగారం క్రైం**
**డిడి9 వార్త మార్చి 04**

గొత్తెకోయగిరిజనప్రజలపై మళ్లీ ఫారెస్టు అధికారుల దాడులు మొదలయ్యాయి ఈసారి భూపాలపొల్లి ఫారెస్టు అధికారులు రెచ్చిపోయారు ములుగుజిల్లాలోని తాడ్వాయి మండలం చాల్వపెల్లి ఊరిచివరలొ గుడిసెలు వేసుకుని కాస్తొ కూస్తొ పొడువ్యవసాయం చేస్తు జీవిస్తున్నారు ఉన్నట్టుండి ఫారెస్టు అధికారులు గ్రామంలోకి వచ్చిభూముల్లో దిగారు ఇరువర్గాల మద్యగొడవ జరిగింది అడ్డుకోవడంతొ కొట్టుకోవడం వరకుదారితీసింది కోపొద్రికులైన గొత్తెకోయగిరిజనులు తిరుగుబాటు చేశారు ఇరువర్గాల మద్యన పోడుమంటలు చెలరేగాయి మాభూముల జోలికొస్తె ఊరుకునేది లేదని తాడు పేడొ తెల్చుకుండా మనిహెచ్చరించారు అటవీ భూములను తాము వదిలమని మొక్కలు ఖచ్చితంగా నాటుతామని బెదిరించినట్లు గిరిజనులు అన్నారు చాలాకాలంగా నిశబ్దంగా ఉన్నటువంటి కాల్వపెల్లిలొ మళ్లి ఉద్యమం లేస్తుందా? అటవీశాఖ అధికారులు దాస్టికం చేతివాటం చేయడం తొ మంత్రి ఇలాకాలొ అటవీశాఖ భూపాలపెల్లి అధికారులు మూకుమ్మడిగా దాడులకు దిగడం వెనుక వసూళ్లు?ఏదొక అధికారి తప్పటడుగు వేయడం మూలంగా డిపార్టుమొత్తానికి మాయని మచ్చగా మారుతుందనె ఆరోపనలు వస్తున్నాయి మంత్రి ఆదేశాలు కూడ భూపాలపెల్లి అధికారులు బుట్టదాఖలు చేసినట్లేనా అవునని అనిపిస్తుంది గిరిజనులపై దాడులకు దిగినది రేంజరా లేక సెక్షన్ అధికారినా ఓ మహిళా బీటదికారి అమ్మాయిచేతులు పట్టిబయటకు లాక్కొచ్చి వెల్లువిరవడం గోరంగా తిట్టడం ఏమిటి? ఇలాంటి గొడవలతొ సద్దుమనిగిన మావొయిస్టు ఉద్యమం మళ్లీ జీవంపోసిట్లవుతుందనె సందేహలు వస్తున్నాయి ఉన్నట్టుండి కాల్వపెల్లిలొనె ఇది జరగాలా చర్చానీయాంశంగా మారింది ములుగుజిల్లాలొ సంచలనంగా మారింది అన్నిటి వి చానళ్లు పత్రికలలొ ప్రచురితం అయుంది మారుమూల గ్రామం,,మండలం,,జిల్లాదాటి ఏకంగా హైద్రాబాదుకు చేరుకుంది ముఖ్యమంత్రి దృష్టికి వెల్లినట్లు తెలిస్తుంది

**ఏం జరుగుతుందో చూడాలి!**

కాల్వాపెల్ల ఘటనపై ఏం జరుగుతుందొ చూడవలసింది దాడికిపాల్పడిన అధికారులు,,సిబ్బందిపై ప్రభుత్వం చర్యలుతీసుకుంటుందా? లెకపట్టించుకొకుండా సున్నితంగా మందలించి వదిలివేస్తుందా జిల్లాప్రజలు ఎదురుచూస్తున్నారు మంత్రి సీతక్క ఇలాకాలొ భూపాలపెల్లి ఫారెస్టు అధికారులు దాడులకు పాల్పడటం ఆదేశాలు కూడాబుట్టదాఖలు చేసినట్లేకథా అంటున్నారు,,

**గిరిజనహక్కులనుకాలరాయడమె,,,ఏ ఎస్ యు !!**

కాల్వపెల్లిలొ గీరిజనభూములపై భూపాలపెల్లి ఫారెస్టు అధికారులు దాడులు చేయడం సరైందికాడు ఎ ఎస్ యు రాష్ట అద్యక్షుడు కొప్పులరవి అన్నారు గొత్తెకోయగూడెం సందర్శించి పరశీలించారు ఈదాడి ఖండిస్తున్నట్లు తెలిపారు రాజ్యంగబద్దంగా రూపొందించిన జి ఓ ప్రకారమె అదివాసీలు గుడిసెలు వేయడం 25నుంచి 30 ఏండ్లకిందట నుంచిభూములు సాగు చేస్తుంటె ఇప్పుడువచ్చి అటవీశాఖ భూములనడం అవి వివేకమె అవుతుందన్నారు కావాలనె చేస్తున్నట్లు తెలుస్తుందన్నారు,

## వేదమంత్రాల నడుమ
# వైభవోపేతంగా తిరు కళ్యాణ మహోత్సవం

- అంగరంగ వైభవంగా వేంకటేశ్వర స్వామి కళ్యాణం
- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం
- సామాజిక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు
- మొక్కులు తీర్చుకున్న భక్తులు
- భక్తులతో కిటకిటలాడిన వెంకటాపురం





**డిడి 9 వార్త వెంకటాపురం**

నూగురు వెంకటాపురం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. పురోహితుల వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు వేలాదిగా తరలివచ్చిన భక్తజన సందోహం నడుమ శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు పక్కనే ఉన్న ఛత్తీస్గఢ్ రాష్ట్రంనుండి సైతం భక్తులు ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. కోరిన కోరికలు తీర్చే ఆలయంగా ప్రసిద్ధిగాంచిన వెంకటాపురంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి ఏడాది జరిగే తిరు కళ్యాణ మహోత్సవాలకు భక్తులు తండోపతండాలుగా రావడం ఆనవాయితీ. ఈ కళ్యాణ మహోత్సవానికి వచ్చి తిలకించడం ద్వారా అనుకున్నవన్నీ జరుగుతాయని ప్రగాఢమైన నమ్మకం భక్తుల్లో నెలకొని ఉన్న నేపథ్యంలో ప్రతి ఏడాది జరిగే ఈ ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో రావడం పరిపాటిగా మారింది. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తజన సందోహానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవాదాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు తాటాకు పందిళ్లు మంచిది సౌకర్యంతో పాటు స్వచ్ఛంద సంస్థలు పుర ప్రముఖుల ఆధ్వర్యంలో మంచినీటి సరఫరా అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుకాణాల సముదాయాలు భక్తులను ఆకట్టుకుంటాయి. వచ్చిన భక్తులకు ఎప్పటి రాగానే భగవాన్ సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో త్రాగునీటి సౌకర్యం కల్పించారు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం మంచినీటి బాటిల్ సరఫరా చేశారు. సీనియర్ పాత్రికేయులు బాచినేని ప్రవీణ్ భక్తులకు పెరుగు మజ్జిగ ప్యాకెట్లు అందించారు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తాటి ప్రసాద్ ఫ్యాన్సీ షాప్ ఆధ్వర్యంలో తాటి శ్రావణ్ తాటి దినేష్లు భక్తులకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కళ్యాణ మహోత్సవాలకు పుర ప్రముఖులు రాజకీయ ప్రముఖులు హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందారు



